TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 104 | శుక్రవారం 12-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## శాస్త్రీయ అధ్యయనాల హబ్‌గా రాష్ట్రం

**'నాణేలు, దక్షిణాది ఆర్థిక వ్యవస్థ'పై సదస్సులో భట్టి**

హైదరాబాద్, డిసెంబరు 11

రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనాలకు కేంద్రీకృత హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. న్యూమిస్మాటిక్స్(నాణేల శాస్త్రం) అధ్యయనం, వారసత్వ పరిరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో న్యూమిస్మాటిక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం 'దక్షిణ భారత దే?శంలో నాణేలు, ఆర్థిక వ్యవస్థ' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో వారసత్వ ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు తమ వాణిజ్య నెట్‌వర్క్‌లను నాణేల ద్వారా విస్తరించగా... కాకతీయుల నుంచి విజయనగర సామ్రాజ్యం వరకు నాణేల ఆవిష్కరణలు కొనసాగాయని చెప్పారు.

## మొక్కజొన్న రైతులకు రూ.588 కోట్లు!

**నేడు ఖాతాల్లో జమ చేస్తామన్న మంత్రి తుమ్మల**

హైదరాబాద్, డిసెంబరు 11

మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించిన రైతుల ఖాతాల్లో శుక్రవారం నగదు జమచేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు 2.45 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను రైతుల నుంచి సేకరించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 55,904 మంది రైతులకు ప్రస్తుతం చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఆయిల్ ఫెడ్ కార్యాలయంలో మంత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకే ఆయన బషీర్‌బాగ్‌లోని ఆయిల్ ఫెడ్ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికి అధికారులు గానీ, సిబ్బందిగానీ కార్యాలయానికి రాలేదు. కార్యాలయమంతా ఖాళీ కుర్చీలతో కనిపించటంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టరును పరిశీలించారు. తుమ్మల వెనుదిరిగే సమయంలో ఒకరిద్దరు అధికారులు రావడంతో వారిని మందలించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# పంచాయతీల్లో.. పైచేయి

- తొలి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిపత్యం.. సగానికిపైగా గెలిచిన పార్టీ మద్దతుదారులు
- 4231 సర్పంచులకుగాను 2367 హస్తం ఖాతాలో
- 58.5 శాతానికిపైగా కైవసం చేసుకున్న కాంగ్రెస్
- 26 శాతం సీట్లను గెలుచుకున్న బీఆర్ఎస్
- గులాబీ ఖాతాలో 1,055 పంచాయతీలు
- సిద్దిపేట జిల్లాలో కాంగ్రెసను మించి సీట్లు
- సిరిసిల్లలోనూ హస్తం మద్దతుదారులదే హవా
- బీజేపీ నామమాత్రమే.. 186 చోట్లనే గెలుపు
- 10 శాతం పంచాయతీల్లో ఇతరుల పాగా
- రాజకీయంగా ఆధిపత్యం నిలబెట్టుకున్న కాంగ్రెస్
- నాడు అసెంబ్లీ ఎన్నికల్లో.. నేడు స్థానికంలో..

**హైదరాబాద్, డిసెంబరు 11:**

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెసదే పైచేయి అయింది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలను గెలుచుకున్న పట్టును నిలబెట్టుకుంటూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను కూడా తమ ఖాతాలో వేసుకుంది. తొలివిడతకు సంబంధించి మొత్తం 4,236 పంచాయతీలకు నోటిఫికేషన్ ఇవ్వగా గురువారం 3,836 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవాలు కలుపుకొని 2,367 చోట్ల కాంగ్రెస్ పార్టీ మద్దతిచ్చిన వారు సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థుల్లో 1,055 మంది సర్పంచులుగా గెలుపొందారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా 30 జిల్లాల్లో అధికార పార్టీ ఆధిపత్యం ప్రదర్శించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో మాత్రం బీఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మొత్తంగా కాంగ్రెస్ 58.5 శాతం గెలుపొందగా, బీఆర్ఎస్ 26 శాతం సీట్లను గెలిచింది. ఇక బీజేపీ ప్రభావం నామమాత్రమే అయింది. తొలి విడత మొత్తంగా ఆ పార్టీకి 186 సర్పంచ్ స్థానాలు మాత్రమే దక్కాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 24 పంచాయతీల్లో కమలం పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. ఏకంగా ఐదు జిల్లాల్లో ఆ పార్టీ ఖాతా కూడా తెరవలేకపోయింది. కేవలం 4.6 శాతం స్థానాలను మాత్రమే దక్కించుకోగలిగింది. కమ్యూనిస్టులు, స్వతంత్రులు, ఇతరులు కలిపి 439 పంచాయతీల్లో పంచాయతీల్లో విజయపతాకం ఎగురవేశారు. 10 శాతానికి పైగా పంచాయతీలను వీరు దక్కించుకోవడం గమనార్హం.

# మీరు పని చేయట్లేదు

## తెలంగాణ బీజేపీ నేతలపై మోదీ ఆగ్రహం

- ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్నా రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ఘోరం
- ముఠా తగాదాలు పెరిగాయి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన చాన్స్ చేజార్చుకున్నాం
- పార్టీ బలంగా లేకపోవడంపై రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులపై ప్రధాని ధ్వజం

న్యూఢిల్లీ, హైదరాబాద్, డిసెంబరు 11

దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో తెలంగాణలో బీజేపీ బలహీనంగా ఉన్నదని.. రాష్ట్ర ఎంపీలపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజానికి తెలంగాణలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ.. పార్టీ నేతలు సరిగా పనిచేయట్లేదని, ముఠా తగాదాలు పెరిగాయని.. 8 మంది ఎంపీలున్నా కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించట్లేదని అసంతృప్తి వెలిబుచ్చారు. తన అంచనా ప్రకారం బీజేపీ పట్ల తెలంగాణ ప్రజల్లో ఎంతో ఆదరణ ఉన్నా.. నాయకులు పనిచేయకపోవడం వల్లనే పార్టీ పరిస్థితి ఘోరంగా తయారైందని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ ఎంపీలకు గురువారం పార్లమెంట్ అనెక్సీలో అల్పాహార విందు ఇచ్చిన ప్రధాని మోదీ.. ఆ మూడు చోట్లా పార్టీ పనితీరుపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా తెలంగాణలో ఎంపీల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్న ఆయన.. తెలంగాణలో ఎందుకు వెనుకబడిపోతున్నారని



ప్రశ్నించారు. తెలంగాణలో పార్టీ గ్రాఫ్ పెరిగేందుకు మంచి అవకాశం ఉన్నా ఉపయోగించుకోవడంలో విఫలమవుతోందని, ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు ఎనిమిది మంది ఎంపీలున్నా పార్టీ బలహీనంగా ఉన్నదని ధ్వజమెత్తారు. దీనిపై ఒక ఎంపీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా.. "మేరే కో సబ్ కుచ్ మాలూం" అని మోదీ ఘాటుగా స్పందించినట్లు సమాచారం.

## గ్లోబల్ విజన్ అద్భుతం

**రేవంత్‌కు అధిష్ఠానం ప్రశంసలు..**

**మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి సీఎం నివాళి**




**న్యూఢిల్లీ, డిసెంబరు 11**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, విజన్ అద్భుతంగా ఉందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం అభినందించింది. బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్.. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని వారి నివాసాల్లో గురువారం స్వయంగా కలిశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విశేషాలను వారికి వివరించారు. సమ్మిట్ విజయవంతం కావడం, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాబట్టేందుకు ఒప్పందాలు చేసుకోవడంపై రేవంత్ రెడ్డిని ఖర్గే, ప్రియాంక అభినందించారు. సీఎం వెంట మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్ ఉన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ట్రంప్ ప్రతినిధి రావడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీనియర్ జర్నలిస్టు శేఖర్ గుప్తాతోపాటు పలువురు ప్రముఖులు అభినందించారు. ఇక, పార్టీ అగ్రనేతలతో భేటీ అనంతరం పార్లమెంట్‌కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సుమారు గంట సేపు అక్కడ గడిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో కాంగ్రెసతోపాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీఎం రేవంత్ హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. ఇక, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఢిల్లీలోని తన నివాసంలో ప్రణబ్ ముఖర్జీ చిత్రపటానికి సీఎం రేవంత్ గురువారం నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో ప్రణబ్ ముఖర్జీ పాత్ర కీలకమని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

# అన్నీ నేనే చూడాలా..

## మంత్రులూ చొరవ తీసుకోవాలి: ముఖ్యమంత్రి

- పరిశ్రమలకు భూకేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై స్పందించండి
- రుషికొండపై నిర్ణయం ఇంత ఆలస్యమా?.. సబ్ కమిటీపై అసహనం
- సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చేనేతలకు విద్యుత్ రాయితీలు
- ఇళ్ల నిర్మాణాలు చేపట్టని జగనన్న కాలనీలపై సమగ్రంగా అధ్యయనం
- ఇళ్లు కట్టుకోవడానికి ఇష్టపడని వారి స్థలాలు ఇతరులకివ్వొచ్చా?: సీఎం
- 3 శాఖలు కలిసి టూరిజం ప్రాజెక్టులు చేపట్టాలి: డిప్యూటీ సీఎం సూచన
- ప్రతి అంశాన్నీ నేనే పర్యవేక్షించాలా? మంత్రులు క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. అప్పటికీ కాకుంటే నా దృష్టికి తీసుకురావాలి : చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు 11**

పరిశ్రమలకు భూకేటాయింపుల్లో ఎదురవుతున్న సమస్యలు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇన్‌చార్జి మంత్రులు చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతి అంశాన్నీ తానే పర్యవేక్షించాలా అని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అప్పటికీ కాకుంటే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేయడం, స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ఇన్‌చార్జి మంత్రులే చొరవ తీసుకోవాలన్నారు. గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చించిన అనంతరం ఆయన మంత్రులతో మాట్లాడారు. రుషికొండ ప్యాలెస్‌పై నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయాన్ని తీసుకోవడంలో జాప్యం చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, రుషికొండ ప్యాలెసను ఏ విధంగా ఉపయోగిస్తే మంచిదో వీలైనంత త్వరగా తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిర్ణీత సమయం పెట్టుకుని పనిచేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు, సంబంధిత అధికారులకు సూచించారు. పర్యాటక శాఖ, అటవీశాఖ, దేవదాయ శాఖ కలిసి సంయుక్తంగా చేపట్టదగిన పర్యాటక ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయేమో పరిశీలిస్తే బాగుంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ ఆలోచన బాగుందని సీఎం అన్నారు. దీనిని పరిశీలించాలని సంబంధిత మంత్రులను, అధికారులను ఆదేశించారు. సౌర విద్యుదుత్పత్తికి కేంద్రం పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తోందని, వీటిని ఉపయోగించుకుని పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాలను వేగవంతం చేయాలని సీఎం చెప్పారు. పగటి పూట విద్యుత్ వినియోగ భారాన్ని తగ్గించుకునేందుకు ఈ పథకాలు ఉపయోగపడతాయన్నారు. చేనేతలకు విద్యుత్ రాయితీలు ఇవ్వడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపినా ఇంకా అమలు చేయకపోవడాన్ని కొందరు మంత్రులు ప్రస్తావించారు. ఎందుకు అమలు చేయడం లేదని ఆర్థిక శాఖ అధికారులను సీఎం ప్రశ్నించారు. పీఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుండడంతో, ఉచిత విద్యుత్ పథకాన్ని ఆపామని వారు చెప్పడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చేనేతలకు విద్యుత్ రాయితీలను వెంటనే అందించాలని ఆదేశించారు.

## 17 నుంచి రాష్ట్రపతి శీతాకాల విడిది

**21 వరకు రాష్ట్రంలో ఉండనున్న ద్రౌపది ముర్ము**

**విడిది ఏర్పాట్లపై సీఎస్ రామకృష్ణారావు సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 11**

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17వ తేదీ నుంచి 21 వరకు 5 రోజులపాటు రాష్ట్రంలో ఉండనున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. విడిది ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి విడిది కోసం అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. పోలీసు విభాగం తగిన భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని.. ఆరోగ్య శాఖ తమ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్లు-భవనాల శాఖ అవసరమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని, జీహెచ్ఎంసీ అధికారులు రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్తు శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటల పాటు పాములు పట్టే (స్నేక్ క్యాచర్) బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# విత్తన బిల్లుకు బీఆర్ఎస్ వ్యతిరేకం

**కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్ర ప్రతిపాదనలు..**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**



**హైదరాబాద్, డిసెంబరు 11**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విత్తన బిల్లు ముసాయిదాను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కేంద్రం ప్రతిపాదించిన విత్తన బిల్లు రైతుల కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం తెచ్చినట్టుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. విత్తన ట్రయల్స్ లేకుండా విదేశీ కంపెనీలు దేశంలో తమ విత్తనాలను అమ్ముకునేందుకు వీలుగా ఆ బిల్లులో నిబంధనలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఆ విధానాల వల్ల దేశీయ విత్తన భద్రత, విత్తన సార్వభౌమత్వం ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. రాష్ట్రాలకు, వ్యవసాయ యూనివర్సిటీలకు బిల్లులలో ప్రాధాన్యం లేకుండా చేశారని తెలిపారు. రాష్ట్రాల పరిధిలోని వ్యవసాయ రంగంలో కీలకమైన విత్తనాల అంశంపై అధికారం ఆ బిల్లులోని అంశాల వల్ల కేంద్రం చేతుల్లోకి వెళుతుందని చెప్పారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు చట్టాలు చేసుకునే అంశాన్ని బలహీనం చేసేలా ప్రతిపాదిత చట్టం ఉందని కేటీఆర్ తెలిపారు. నకిలీ విత్తనాల కట్టడి అంశంపై, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే అంశంపై బిల్లులో స్పష్టత లేదన్నారు. అలాగే, కార్పొరేట్ కంపెనీలు తమకు అనుకూలంగా విత్తనాల ధరలను నిర్ణయించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలను తయారు చేసిన కంపెనీలను కాకుండా కేవలం అమ్మకందారులను బాధ్యులను చేసేలా చట్టం రూపొందించారన్నారు.

# ఓటర్లకు చేరువ అవుతున్న బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి

**కురవి ప్రజలకు ఆడబిడ్డను, సుపరిచితురాలను**

**సర్పంచిగా గెలుపు నాదే గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే**

**నేను సర్పంచ్ అయితే అవక తవకలు జరగ కుండా చూస్తా,**

**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాదావత్ లక్ష్మీరాజు నాయక్**




**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 11,** ఈనెల 17వ తేదీన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాధావత్ రాజు లక్ష్మీ నాయక్ బ్యాటు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని వేడుకుంటున్న, గురువారం మండల కేంద్రంలో ఆమె తొవ్వ దినపత్రికతో మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డి.ఎస్. రెడ్యా నాయక్ ఆశీర్వాదంతో సహకారంతో టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి సలహాలు సూచనలతో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ నూతక్కి పద్మ నరసింహారావు, మాజీ సీనియర్ వార్డు మెంబర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, మాజీ జెడ్పిటిసి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనతం కవిత విజయ్, లతో కలిసి వారి అపార అనుభవంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని జిల్లాలోనే నెంబర్ వన్ మేజర్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతనని కురవిలో సెంట్రల్ లైటింగ్, అరకుర వసతులు ఉన్న అంగడి (సంత) పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు, సర్పంచిగా గెలిచిన వెంటనే పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు, అంగడికి వచ్చే ప్రజలకు కూరగాయలు ఇతర వస్తువులమ్మె చిరు వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఇంతకుముందే ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచుకున్నానని అన్నారు, గ్రామంలో చానా సిసి రోడ్లు సైడు కాలువలు నిర్మించాల్సి ఉందని అన్నారు. సర్పంచ్ గా గెలిపించితే పైన అధికారం లేకపోయినా మాజీ మంత్రివర్యులు సత్యావతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత వారికి ఉన్న అపార అనుభవంతో ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మంత్రులతో సంబంధాలు కలిగి ఉన్న నాయకులు కాబట్టి వారితోటి నిధులు తెప్పించుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కురవి మేజర్ గ్రామపంచాయతీలో ప్రజలు ప్రతి ఒక్కరూ మహిళలు పురుషులు ఆదరించి అభిమానించి మీకే మా ఓటు అని అంటున్నారని అన్నారు, గత సర్పంచ్ నూతక్కి పద్మ నరసింహారావు చేసిన పనులు నేడు గ్రామపంచాయతీ ఎన్నికలకు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. కురవి గ్రామ ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీపై ఏ మత్రం అభిమానం తగ్గలేదని అన్నారు. ఈనెల 17వ తారీకు జరిగే పంచాయితీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీరాజు నాయక్ ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నాను.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి పట్టం కట్టేందుకు సిద్ధమైన వెల్లంకి జనం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 11**

వెల్లంకిలో ఆయన అంటేనే ఒక ఆపన్న హస్తం అని పేరు, పేదోళ్లకు పెద్దన్న.. ఆయనే ప్రముఖ చేనేత పారిశ్రామిక వేత్త ,అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఇడెం రాధా శ్రీనివాస్ సామాజిక సేవలో ముందు వరసలో ఉంటారు. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యకిగా ఆయనకు పేద, మధ్యతరగతి ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసు. ఆయనకు గ్రామం అన్నా. గ్రామంలోని ప్రజలన్నా. ఎంతో ప్రీతి తాను సంపాధించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఎప్పటికప్పుడు ఆలోచించే వ్యక్తి ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య రాధను బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దించారు. వెల్లంకి అభివృద్ధి ప్రదాత తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి సహకారంతో పాటు ప్రజల ఆశీస్సులు ఆయనకు




మెండుగా ఉండటంతో ఆయన గెలుపు లాంఛన ప్రాయంగానే మారిందని అంతా అనుకుంటున్నారు. ఇడెం స్వరూపా సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఆయన పలు సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని ప్రజలకు వాటర్ డ్రింకింగ్ క్యాన్లు, పేదలకు దుప్పట్లు పంపిణీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హై స్కూల్ విద్యార్థులకు టై,బెల్టు ఇతర మెటీరియల్ పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. గ్రామంలో స్వాగత తోరణాలు(ఆర్చ్)నిర్మించారు. గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలకే కాకుండా జిల్లాలో ఉన్న కొన్ని దేవాలయాలకు దీపం నూనె అందిస్తూ వస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండగకు బట్టలు పెడతూ వస్తున్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పెళ్లిలు పేరంటాలకు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డును ప్రధానం చేశారు. ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఈయన ఓ నేతన్న కథ అనే సీడీని కూడా ఆవిష్కరింప చేశారు. చేనేత సమస్యలపైన ఛలో డిల్లీ వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్తర అమెరికాలో జరిగిన ప్రపంచ పద్మశాలీ సదస్సుకు గౌరవ అతిథిగా ఈయనకు స్వాగత కూడా లభించింది. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం సేవా గుణం కలిగిన ఇడెం శ్రీనుకే తమ మద్దతు అంటు వెల్లంకి గ్రామ ప్రజలు ముక్త కంఠంతో అంటున్నట్లుగా తెలుస్తోంది. ఏ పదవి లేకుండానే ప్రజల బాగోగులు ఆలోచిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఇడెం శ్రీను ఇక సర్పంచిగా అవకాశం ఇస్తే అన్ని విధాల అండగా ఉంటాడని గ్రామ ప్రజలు చెబుతున్నారు.



# దాతృత్వం చాటిన చిలువేరు సమ్మయ్య గౌడ్

**దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత**



**కేసముద్రం,డిసెంబర్11,తొవ్వ**

కేసముద్రం మున్సిపాలిటీ బడి తండాకి చెందిన భానోత్ మంగని-బాలు ల కుమారుడు చికెన్ సెంటర్లో పనిచేసే కడు బీదవాడైన బానోత్ సందీప్ గురువారం మృతి చెందారు..ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానిక యువకులు దుష్యంత్ నాయక్ సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే బడితండా బాధితుడి ఇంటికి చేరుకొని సందీప్ పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి తండావాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు..




# గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం

**-14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంతను గెలిపిద్దాం**

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 11**






బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 14వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దినేని శాంత(బేబీ)గ్రామ పంచాయతీ 14వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు,కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాలలో అభివృద్ధికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.వార్డు స్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో పనులు పారదర్శకంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని,తమకు కేటాయించిన గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంత(బేబీ) ఓటర్లను కోరారు.

# స్టూలు గుర్తుకు ఓటేయ్యండి..

**- 6వ వార్డు మెంబెరుగా గెలిపించండి**

**- అభ్యర్థి తిరుమల స్వర్ణలత**

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 11**






మండలంలో సిపిఐ,సీపీఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బయ్యారం గ్రామ పంచాయతీ 6వ వార్డు మెంబరుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలత గురువారం నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజల్లో అందుబాటులో ఉంటానని. తమకు కేటాయించిన స్టూలు గుర్తుకు మీ అమూ ల్యమైన ఓటు వేసి గెలిపించాలని 6వ వార్డు ఓటర్లను కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు తమ వంతు ఆర్దిక సేవలు అందించి 6వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తామని ప్రజల మద్దతుతో వార్డును, గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకోచ్చేందుకు కృషి చేస్తానని తిరుమల స్వర్ణలత ఓటర్లకు తెలియజేశారు.

# దిశ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 11**

మండల కేంద్రంలోని బయ్యారం మండల దిశ రిపోర్టర్,సీనియర్ జర్నలిస్టు,మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు,నాయిని ఇంద్రారెడ్డి తండ్రి నాయిని పుల్లారెడ్డి ఈనెల 5న అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పునందించారు.అనంతరం వారి కుటుంబ బాగోగుల విషయాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి అండగా ఉంటామని,అధైర్య పడవద్దని వారికి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి, నాయకులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, వార్త రిపోర్టర్ సుమన్ రెడ్డి,కపిల్,ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బయ్యారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో దొంగల కలకలం...!

**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 11**




మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మైదాన ప్రాంతంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం ఆరబోసుకుని ఉండగా, బుధవారం రాత్రి దొంగలు ధాన్యాన్ని పక్కనే ధాన్యం పోసిన గుర్తు తెలియని రైతు దొంగిలించినట్లు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల వెంకటరెడ్డి తన ధాన్యాన్ని సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద అరబోయగా,గురువారం ఉదయం ధాన్యం పట్టాలలో ఆరబోసేందుకు వచ్చి ధాన్యం కుప్పను పరిశీలించగా సుమారుగా మూడు నుండి నాలుగు బస్తాల ధాన్యం దొంగతనానికి గురైనట్లు రైతు గుర్తించినట్లు తెలిపారు.దీనిపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

# ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు

- రేపే లొంగిపోవాలని నిర్దేశం
- మధ్యంతర అరెస్ట్ ఉపశమనంపై సిట్ అభ్యంతరం
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం
- శారీరక హింసకు గురి చేయవద్దని దర్యాప్తు బృందానికి సూచన

**హైదరాబాద్, డిసెంబర్ 11**
తెలంగాణలో భారీ రాజకీయ చర్చకు దారితీసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు గట్టి ఎదురుదెబ్బ ఇచ్చింది. రేపు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట బేషరతుగా లొంగిపోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తులో ప్రభాకర్ రావు సహకరించకపోవడమే ఈ నిర్ణయం తీసుకునేందుకు కారణమని ధర్మాసనం పేర్కొంది. సిట్ అధికారులు తమ పిటిషన్‌లో ప్రభాకర్ రావు గతంలో మంజూరైన మధ్యంతర అరెస్ట్ ఉపశమనాన్ని ఉపయోగించుకుని దర్యాప్తుకు సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా కేసులో కీలక ఆధారంగా ఉన్న ఐఫోన్‌కు సంబంధించిన క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి, సమాచారాన్ని దాచిపెట్టారని సిట్ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఉపశమనాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రం ద్వారా సుప్రీంకోర్టుకు వివరించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం ప్రభాకర్ రావు రేపే విచారణాధికారుల ముందు లొంగిపోవాలని స్పష్టం చేసింది. కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితుడు పూర్తి సహకారం అందించాల్సిన అవసరముందని పేర్కొంది. విచారణలో ఆటంకాలు తొలగించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం భావించింది. అయితే, ప్రభాకర్ రావు



లొంగిన తర్వాత దర్యాప్తు బృందం ఆయనను శారీరకంగా హింసించకూడదని సుప్రీంకోర్టు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. న్యాయపరమైన ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని, కేసుకు సంబంధించిన సాక్ష్యాలను సమగ్రంగా విశ్లేషించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు చుట్టూ చట్టపరమైన ఉచ్చు మరింత బిగుసుకున్నట్లుగా భావిస్తున్నారు.

# మెస్సీ ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం
- మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం
- ఉప్పల్ స్టేడియంలో డిసెంబర్ 13న ఎగ్జిబిషన్ మ్యాచ్



**హైదరాబాద్, డిసెంబర్ 11**
ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థే నిర్వహిస్తోందని, ప్రభుత్వం అవసరమైన సాంకేతిక, భద్రతా సహకారం మాత్రమే అందిస్తుందని పేర్కొన్నారు. నగరానికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు రావడం గర్వకారణమని అన్నారు. మెస్సీ హైదరాబాద్ పర్యటనలో తాను కూడా ఒక అతిథిగా మాత్రమే పాల్గొంటున్నానని సీఎం రేవంత్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఢిల్లీలో కలిసిన పలువురు ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు. మెస్సీ వంటి ప్రపంచ క్రీడా ప్రతిభా వంతుడు హైదరాబాద్‌కు రావడం రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకువస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో నిర్వహించనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు ఆయన ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, విదేశీ క్రీడాకారులు, ఇతర ప్రముఖులు రెండు జట్లుగా విడిపోయి ఆటలో పాల్గొననున్నారు. క్రీడాభిమానులకు ఈ మ్యాచ్ విశేష ఆకర్షణగా మారనుందనే అంచనాలు ఉన్నాయి. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ చెకింగ్, వీఐపీ ముమ్మర బందోబస్తు వంటి కార్యక్రమాలకు ప్రత్యేక బృందాలను నియమించారు. అంతర్జాతీయ ఆటగాడి పర్యటనలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# అఖండ-2 టికెట్ ధరల పెంపుపై హైకోర్టులో పిటిషన్

- టికెట్ రేట్ల పెంపుకు తెలంగాణ ప్రభుత్వ అనుమతి
- జీవోను రద్దు చేయాలంటూ న్యాయవాది హైకోర్టు ద్వారానికి వెళ్లిక

**హైదరాబాద్, డిసెంబర్ 11**
భారీ అంచనాలతో విడుదలకు సిద్ధమైన నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రధారి 'అఖండ 2: తాండవం' సినిమా టికెట్ ధరల పెంపు వివాదం హైకోర్టు వరకు చేరింది. డిసెంబర్ 12 నుంచి సినిమా విడుదలయ్యే నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన టికెట్ రేట్ల పెంపు అనుమతిని సవాల్ చేస్తూ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, టికెట్ ధరల పెంపుతో పాటు ప్రత్యేక షోల నిర్వహణ అంశాలపై కూడా పరిశీలన చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, డిసెంబర్ 12 నుంచి 14 వరకు 'అఖండ 2' సినిమాకు సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్స్‌లలో రూ. 100 అదనంగా వసూలు చేసుకోవచ్చు. అదనంగా డిసెంబర్ 11న జరగనున్న ప్రీమియర్ షో టికెట్ ధరను రూ. 600గా నిర్ణయించేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించింది. భారీ ఖర్చుతో రూపొందుతున్న సినిమా, పెరిగిన ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. టికెట్ రేట్ల పెంపుకు అనుమతించడమే కాకుండా, అదనపు వసూళ్లలో 20 శాతాన్ని సినీ



కార్మికుల సంక్షేమానికి కేటాయించాలని ప్రభుత్వం సినిమా బృందానికి షరతు విధించింది. దీనివల్ల టికెట్ ధరల పెంపు వల్ల వచ్చే లాభంలో ఒక భాగం ప్రత్యక్షంగా కార్మికుల అభ్యున్నతికి ఉపయోగపడుతుందనే ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం సినీ పరిశ్రమలో మిశ్రమ స్పందనను తెచ్చింది. ఈ జీవోను రద్దు చేయించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనున్న నేపథ్యంలో ఈ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది.

సినిమా విడుదలకు కేవలం ఒక రోజే ఉండగా, టికెట్ ధరల అంశంపై కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది సినీ వర్గాలు, అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# ఫోన్‌లో ఎక్కువసేపు మాట్లాడొద్దన్నందుకు భర్తపై దాడి

- చికిత్స పొందుతూ మృతి - అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ఘటన - కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు సాగుతోంది



**అల్లూరి సీతారామరాజు, డిసెంబర్ 11**
అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలం మేడూరు గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తరచూ ఫోన్‌లో ఎక్కువసేపు మాట్లాడుతున్న భార్యను మందలించిన భర్త ప్రాణాలు కోల్పోయాడు. భార్య దేవి ఫోన్ వినియోగంపై భర్త రాజారావు (45) అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో ఇద్దరి మధ్య తరచూ వాగ్వాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. తాజాగా జరిగిన గొడవలో ఉద్రిక్తత మరింతగా పెరిగి కుటుంబంలో ఉద్వేగభరిత పరిస్థితి నెలకొంది. మాట మాట పెరిగి తీవ్ర వాగ్వాదంగా మారిన అనంతరం, భార్య కోపంతో భర్తపై పగ పెంచుకున్నట్లు తెలుస్తోంది. రాజారావు నిద్రిస్తున్న సమయంలో దేవి గొడ్డలితో తలపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అకస్మాత్తుగా జరిగిన దాడిలో రాజారావు తీవ్ర గాయాలు పొందడంతో వెంటనే చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి వైజాగ్ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజారావు గాయాల తీవ్రతను తట్టుకోలేక చివరకు మరణించాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. రోజువారీ కుటుంబ కలహం ఇలాంటి తీవ్రమైన పరిణామానికి దారితీసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు ఇద్దరూ తండ్రిని కోల్పోవడం కుటుంబాన్ని మానసికంగా కుంగదీసే పరిస్థితి ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, బాధితుడి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు దారితీసిన కారణాలను సమగ్రంగా విచారిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# నేను మీ నాయకుడిని కాదు మీ సేవకుడిని..

**శోభనాద్రిపురం సర్పంచ్ అభ్యర్థి కంచి మధుసూదన్**

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 11**



రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కంచి మధుసూదన్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నేను మీ నాయకుడిని కాదు మీ సేవకున్ని తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే గ్రామంలో పర్మినెంట్ త్రాగునీరు సమస్య లేకుండా చేస్తానని, ఆసిఫ్ నగర్ కాలువ కట్టపై రైతులకు ఇబ్బంది లేకుండా రోడ్డును వెడల్పు చేస్తానని, గ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరింప చేస్తానని, గ్రామంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసి గ్రామంలో సెల్ఫోన్ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తానని, చదువుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేస్తానని, చదువుకున్న యువకుల కోసం గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేసి వారిని వివిధ ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. ప్రధానంగా చెరువు కింద ఊర కాలువ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం కృషి చేస్తానని, గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చేస్తానని, ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని నిజమైన పేదవాడికి అందే విధంగా చూస్తానని, ఒక్కసారి తనను ఆదరించి కన్నతల్లి లాంటి గ్రామం యొక్క రుణం తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# వందేమాతరం, సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అల్పాహారం..



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 11**
రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో వందేమాతరం మరియు సుమధుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి 9వ తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థినులకు సాయంత్రం తరగతుల ప్రారంభానికి ముందు అల్పాహారాన్ని అందించడానికి దాతల సహకారం కోరారు. రామన్నపేట లోని వ్యాపారవేత్త కొంపెల్లి సురేష్ సుమలత వారి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినులకు అల్పాహారాన్ని అందజేశారు. 10వ తరగతి విద్యార్థుల గురించి ప్రోత్సహిస్తూ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ కొంపల్లి సురేష్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ తొర్రూర్ జోన్ సోషల్ దాస వారి సేవా పురస్కారాలు

**తొర్రూర్ డిసెంబర్ 11**



తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో రీజియన్ 3 జోన్ 1 చైర్మన్ దాస సాయితేజ ఆధ్వర్యంలో జోన్ సోషల్ 2025 - దాస వారి సేవ పురస్కారాలు కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ గోపరాపు రామా ఉపేందర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్ జోన్ చైర్మన్ ఎం మోహన్ రావు, పాల్గొన్న కార్యక్రమంలో 2025 వాసవి క్లబ్ లకు చేసిన సేవలకు అవార్డులు ఇచ్చినారు. కార్యక్రమంలో వాసవి మాత చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూర్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్ ,వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొరూర్ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు ఉత్తమ అధ్యక్షులు గా చిదిరాల నవీన్ కుమార్ , ఉత్తమ ప్రధాన కార్యదర్శి గా ఇమ్మడి రాంబాబు , ఉత్తమ కోశాధికారి గా గోపరాపు నిరంజన్ లకు అవార్డుల ను అందించినారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన దాస వారి సేవా పురస్కారాలకు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసవి క్లబ్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూర్ అధ్యక్షులు బిజ్జాల. వెంకటరమణ, కోశాధికారి కే .చంద్రయ్య, వాసవి వనిత క్లబ్స్ అధ్యక్షురాలు చిధిరాల గీత, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి గీత , చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిదిరాల నిఖిల్ , ప్రధాన కార్యదర్శి కందుకూరి అఖిల్, వాసవి క్లబ్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ

**అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం... రూ.5000 వేలు ఆర్థిక సాయం**

**సమ్మిగౌడ్ ఫౌండేషన్ నిస్వార్థ సేవలు వెలకట్టలేనివి - కేసముద్రం ఫోటోగ్రఫీ అసోసియేషన్**





**కేసముద్రం,డిసెంబర్12,తొవ్వ:**
కేసముద్రం మున్సిపాలిటీ కృష్ణాపురం కు చెందిన రమేష్ ఫోటో స్టూడియో అధినేత కుర్న నగేష్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ మిత్రులు విషయం తెలిపిన వెంటనే నగేష్ భార్య భవాని,కూతురు ధరణి, కుమారుడు త్రిశూల్ లతో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు మున్సిపాలిటీ పరిధిలో గల సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం సమ్మి గౌడ్ వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం, రూ.5000/- ఆర్థిక సహాయం అందజేసారు..గత 25 ఏళ్లుగా కేసముద్రం మండలం టౌన్ లో రమేష్ స్టూడియో ని స్థాపించి మండలం లో ఎంతోమంది ని నూతన ఫోటోగ్రాఫర్స్ గా తీర్చి దిద్ది ఈ సమాజానికి కొత్త మోడల్ ఫోటోగ్రఫీ ని అందజేసిన ఘనత రమేష్ స్టూడియో అన్నదమ్ముళ్లకున్నదని అలాంటి ఒక మంచి ఫోటో గ్రాఫర్ ని మనం కోల్పోవడం చాలా బాధాకరం అని విచారణ వ్యక్తం చేసారు.. కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కేసముద్రం మండలం లో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా కష్టం లో ప్రతీ కుటుంబానికి తనకు ఉన్నదానిలో అండగా నిలుస్తున్న సమ్మన్న నిస్వార్థ సేవలు వెలకట్టలేనివి అని మేము విషయం తెలిపిన వెంటనే స్పందించి కూర్ణ నగేష్ అన్న కుటంబానికి రూ. 10,000 పదివేలు ఆర్థిక సహాయం చెయ్యడం వారి నిస్వార్థ సేవకు నిర్వహించనం అని వారికి కృతజ్ఞతలు తెలిపారు..ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సలహాదారు సామల నర్సయ్య, ప్రభురాని, ధనలక్ష్మి,సీనియర్ ఫోటో గ్రాఫర్స్ కూర్ణ రమేష్, శారదా కుమార్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద దామోదర్,సీనియర్ ఫోటోగ్రాఫర్ బండారు సంపత్ గౌడ్,ఎనుమల కరుణాకర్,సామల ప్రవీణ్,ఆవుపాటి అనిల్, ఎండి పాషా,ఉబ్బపల్లి కృష్ణ,పూజారి నవీన్, ముప్ప శ్రీకాంత్,ఎండి రఫీ,శ్రీను,నీలం సుమన్, ఎండి రజాక్,కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో న్యాయవ్యవస్థకు ప్రత్యేక స్థానం

**సీనియర్ న్యాయవాదులు బి. రవీంద్ర గుప్తా, కొండపల్లి కేశవరావు**

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులకు సన్మానం..**



మహబూబాబాద్:
సమాజంలో న్యాయవ్యవస్థ పట్ల అంచంచల విశ్వాసం కలిగి ఉండటం గర్వకారణమని సీనియర్ న్యాయవాదులు భువనగిరి రవీంద్ర గుప్తా, లయన్ కొండపల్లి కేశవరావులు అన్నారు. బుధవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి. వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ వ్యాస్ దినోత్సవాలను పురస్కరించుకొని సీనియర్ న్యాయవాదులైన రవీంద్ర గుప్తా, కేశవరావు లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఎదురయ్యే అనేక అంతర్జాతీయ, జాతీయ, స్థానిక సమస్యల పరిష్కారానికి కోర్టులను ఆశ్రయిస్తారని వారు పేర్కొన్నారు. అందువల్లే న్యాయవ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని చెప్పారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు అన్ని వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. లయన్స్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న మాట్లాడుతూ.. క్లబ్ నేతృత్వంలో అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి,మైక్రో కమిటీ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు రామసహాయం వెంకట్ రెడ్డి, రావుల రవిచందర్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, బవిరిశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దేవిరెడ్డి, బి. అనిల్ గుప్తా, పీ.వీ. ప్రసాద్, ఎస్. భీం సాగర్, చౌడవరపు సుధాకర్, డోలి సాయి కిరణ్, బొడ్ల మధుసూదన్ రావు, రిటైర్డ్ తహసీల్దార్ పరకాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, రాజ్ కుమార్, మాలె కాశీనాథ్, పమ్మి సనాతన చారి, నవాబ్, సాదుల సురేష్ బాబు, ఆల్టెక్ రమేష్, ఇంద్రసేనారెడ్డి, పి. లక్ష్మి నారాయణ, వి. ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కేసముద్రం మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు




**కేసముద్రం,డిసెంబర్ 11,తొవ్వ:**
తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికలు కేసముద్రం మండల లోని పలు గ్రామాలలో ప్రశాంతంగా ముగిశాయి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు బిచ్చ నాయక్ తండ వాంకుడోత్ రవి నాయక్,సర్వాపురం తండా లకావత్ బాలాజీ, ఉప్పరపల్లి ఏర్పుల కుమారస్వామి సునీత,వెంకటగిరి భూక్య జ్యోతి, తాళ్లపూసపల్లి ఉపేందర్,బోడ మంచా తండా బోడ వీరన్న, ఇంటికన్నె భూక్యమంగ్య,బేరువాడ ఈసం విజయలక్ష్మి, గాంధీనగర్ భూక్య శంకర్ లు ఘన విజయం సాధించగా, తౌరియా తండా ఇండిపెండెంట్ అభ్యర్థి మూడావత్ బుజ్జి విజయం సాధించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సప్పిడి గుట్ట తండా బానోత్ బద్రు నాయక్,పిక్లా తండా ఝూన్సీ,భవాని గడ్డ తండా నునావత్ లక్ష్మణ్, అన్నారం బండి పృథ్వీరాజ్, భుక్యారాం తండా జాటోత్ సోమీ, మహమూద్ పట్నం కట్ల ఎల్లయ్య మహముద్ పట్నం కట్ల ఎల్లయ్య, అర్పణ పల్లి చీర వెంకటమ్మ, పెనుగొండ కంకల లక్ష్మి,కోరుకొండ పల్లి యాసాడి బాలాజీ రెడ్డి,మర్రి తండ తేజు, కల్వల వేల్పుల సుజాత,ధర్మారం తండా నాద్య, పెదమోరి తాండ కొత్తూరు స్వతంత్ర అభ్యర్థి సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి లు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

# నైనాలలో బిఆర్ఎస్ సర్పంచ్ ఘన విజయం

**పదికి పది వార్డులు బిఆర్ఎస్ సొంతం**

**తొవ్వ,నెల్లికుదురు, డిసెంబర్ 11**

మండలంలోని నైనాలలో సర్పంచ్ తోపాటు పదికి పది వార్డులు బిఆర్ఎస్ కైవసం చేసుకుంది.అ గ్రామంలో అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాగిరి వెంకటలక్ష్మి పై బిఆర్ఎస్ అభ్యర్థి యాసం సంధ్య రమేష్ 950ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించారు.నైనాలలో 1731ఓట్లు ఉండగా 1566 ఓట్లు పోలవగా బిఆర్ఎస్ అభ్యర్థి కి 1212 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థి కి 262,బిజెపి అభ్యర్థికి 54 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా భారీ మెజార్టీతో గెలవడంతో గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు.



# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ ని గెలిపించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 11**
బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుసం రమేష కత్తెర గుర్తుకు ఓటేస్తే వలిగొండ ప్రజలు గెలుస్తారని ప్రజలే సర్పంచి అవుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం వలిగొండ రాజీవ్ చౌరస్తాలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వలిగొండలో సర్పంచ్ ఎన్నికలు ఆధిపత్యానికి ఆత్మ గౌరవానికి, ధర్మానికి అధర్మానికి న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. అధిపత్య పెత్తందారి వర్గానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వలిగొండలో భూములు దానం చేశామని పదేపదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, వీళ్లకు వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయని, ఎవరి భూమిని ఎవరికి పంచారని ప్రశ్నించారు. దేవుడు సృష్టించిన భూమి ఎవడి సొత్తు కాదన్నారు. వలిగొండ ప్రజలు ఓటు అనే ఆయుధంతో దొర పెత్తనాన్ని పాతాళానికి తొక్కలని పిలుపునిచ్చారు. వలిగొండలో బిడ్డను సర్పంచ్ గా గెలిపిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్, మాజీ ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతి సత్యనారాయణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడపర్తి బాలరాజు చారి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అప్రోచ్ యువజన నాయకులు బత్తిని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**జనంపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి**



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 11**
గ్రామ అభివృద్ధి కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని జనంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజా అంజిరెడ్డి తెలిపారు. గురువారం నాడు ఉదయం వాడవాడలా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తెచ్చి పనిచేస్తానని, అభివృద్ధి పనులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, గ్రామంలో ఉండే పేద ప్రజలకు వైద్య ఖర్చు కు ఎల్ఓసి, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని కార్యక్రమాలను ప్రజలకు అందేలా చేస్తానని అన్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మండలంలో గెలిచిన సర్పంచులు వీరే

**తోవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 11**
మండలంలోని 31 గ్రామపంచాయతీలకు గాను పార్వతమ్మ గూడెం గ్రామం ఏకగ్రీవం కాగా 30 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 18 , బి ఆర్ఎస్ 8 , బిజెపి 2, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు సర్పంచులుగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచులు నెల్లికుదురు పులి వెంకన్న, ఆలేరు నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి, కాచికల్ ఇట్ట లీల దేవేందర్ రెడ్డి, సొల్ల తండా గూగులోత్ సుజాత, జామ తండా గుగులోతు సోమన్న, హెమ్ల తండా అరుణ భాస్కర్, హనుమాన్ నగర్ తండా గుగులోతు అశోక్, నల్లగుట్ట తండా గుగులోతు హేమలత, శ్రీ రాజ్య తండా ధారావత్ విజయ, రావిరాల కత్తుల కళ్యాణి, వావిలాల గోగుల మమత, మునిగల వీడు బోల్లికొండ చైతన్య, బడి తండా బిలావత్ ధనమ్మ, బంజారా మాలోత్ బాలకృష్ణ, దుర్గ భవాని తండా భూక్య వీరన్న, వస్త్రం తండా గుగులోతు కరుణ, శ్రీరామగిరి మాదరి ప్రశాంత్ బిఆర్ఎస్ సర్పంచులు వీరే బ్రాహ్మణ కొత్తపల్లి చిర్ర యకాంతం గౌడ్, నైనాల యసం సంధ్యా రమేష్, రాజుల కొత్తపల్లి కొండా జనార్ధన్ రెడ్డి, రామన్నగూడెం బండి శ్రీను, కాశ్య తండా బోడా నరసింహ నాయక్, మేచరాజుపల్లి తూర్పాటి శంకరయ్య, మదన తుర్తి వడ్లకొండ రాధ, నరసింహుల గూడెం గొడుగు జ్యోతి రామకృష్ణ, బిజెపి సర్పంచులు రతి రామ్ తండా గుగులోతు సుజాత, పెద్ద తండా బానోత్ సుధారాణి స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన సర్పంచులు ఎర్రబెల్లి గూడెం గుండెబోయిన ఉష అశోక్ యాదవ్, శ్రీ రాజ్య తండా జాటోత్ రాంసింగ్ లు గెలుపొందారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no :9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146



నెల్లికుదురు లో కాంగ్రెస్ అభ్యర్థి
పులి వెంకన్న ఘన విజయం



మునిగల వీడు సర్పంచ్
బోళ్లికొండ చైతన్య





బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్
చిర్ర యకాంతం గౌడ్



శ్రీరామగిరి సర్పంచ్
మాదరి ప్రశాంత్



జామ తండా సర్పంచ్
గుగులోతు సోమన్న



ముడుపుగల్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి
కొత్త హేమంత్ 5 ఓట్ల మెజారిటీ తో గెలుపు



అప్పరాజుపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర భరత్
నాయక్ 431 ఓట్ల తో బారి విజయం...



కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళి నాయక్‌కు చుక్కెదురు
మురళి నాయక్ సొంత ఊరిలో ఓడిపోయిన ఆయన వదిన, కాంగ్రెస్
అభ్యర్థి భూక్యా కౌసల్య
మహబూబాబాద్ మండలం సోమ్లా తండాల్లో
27 ఓట్లతో గెలిచిన ఇస్లావత్ సుజాత అనే మహిళ



చిన్నముప్పారం BRS పార్టీ అభ్యర్థి శ్రీ శ్రీమతి రాయిలీ భవాని శేఖర్ గెలుపు..

# పంచాయతీల్లో పైచేయి

**- తొలి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిపత్యం.. సగానికిపైగా గెలిచిన పార్టీ మద్దతుదారులు**

**హైదరాబాద్, డిసెంబరు 11**

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెసదే పైచేయి అయింది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలను గెలుచుకున్న పట్టును నిలబెట్టుకుంటూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను కూడా తమ ఖాతాలో వేసుకుంది. తొలివిడతకు సంబంధించి మొత్తం 4,236 పంచాయతీలకు నోటిఫికేషన్ ఇవ్వగా గురువారం 3,836 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవాలు కలుపుకొని 2,367 చోట్ల కాంగ్రెస్ పార్టీ మద్దతిచ్చిన వారు సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఇక ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థుల్లో 1,055 మంది సర్పంచులుగా గెలుపొందారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా 30 జిల్లాల్లో అధికార పార్టీ ఆధిపత్యం ప్రదర్శించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో మాత్రం బీఆర్‌ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మొత్తంగా కాంగ్రెస్ 58.5 శాతం గెలుపొందగా, బీఆర్‌ఎస్ 26 శాతం సీట్లను గెలిచింది. ఇక బీజేపీ ప్రభావం నామమాత్రమే అయింది. తొలి విడత మొత్తంగా ఆ పార్టీకి 186 సర్పంచ్ స్థానాలు మాత్రమే దక్కాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 24 పంచాయతీల్లో కమలం పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. ఏకంగా ఐదు జిల్లాల్లో ఆ పార్టీ ఖాతా కూడా తెరవలేకపోయింది. కేవలం 4.6 శాతం స్థానాలను మాత్రమే దక్కించుకోగలిగింది. కమ్యూనిస్టులు, స్వతంత్రులు, ఇతరులు కలిపి 439 పంచాయతీల్లో పంచాయతీల్లో విజయపతాకం ఎగురవేశారు. 10 శాతానికి పైగా పంచాయతీలను వీరు దక్కించుకోవడం గమనార్హం.

**సిద్దిపేట మినహా.. బీఆర్‌ఎస్ డీలా!**

పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమే అయినా.. క్షేత్రస్థాయిలో పార్టీల మధ్య సార్వత్రిక ఎన్నికలను మించి పోటీ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల పక్షాన వర్గాలుగా సమీకరణ జరిగి.. పోరు రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా



తీసుకోవడంతో అభ్యర్థుల ఎంపిక నుంచి నాయకుల మధ్య సయోధ్య కుదర్చడం దాకా మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దగ్గరుండి చూసుకున్నారు. వారి ప్రయత్నం ఫలితాల్లో ప్రతిఫలించింది. సిద్దిపేట మినహా అన్ని జిల్లాల్లోనూ బీఆర్‌ఎస్ కంటే ఎక్కువగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే సర్పంచ్‌లుగా గెలిచారు. కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో మాత్రం బీఆర్‌ఎస్ పైచేయి సాధించింది. ఈ జిల్లాలో తొలి విడతలో 163 పంచాయతీలకుగాను 16 ఏకగ్రీవం కాగా, బీఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులు 75 సర్పంచ్ సీట్లు గెలుచుకోగా.. కాంగ్రెస్ మద్దతిచ్చిన వారు 60 సీట్లలో మాత్రమే గెలిచారు. ఇక్కడ బీజేపీకి 11 స్థానాలు దక్కగా, ఇతరులు 17 స్థానాలను దక్కించుకున్నారు. ఇక బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గం ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రం కాంగ్రెసది పైచేయి అయింది. ఆ జిల్లాలో 42 చోట్ల కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తే 30 చోట్ల బీఆర్‌ఎస్ మద్దతుదారులు గెలిచారు. ఇక తొలి విడతలో 395 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవం కాగా, వీటిలో 90 శాతానికి పైగా కాంగ్రెసకే దక్కాయి. సిద్దిపేట మినహా అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యత సాధించినా.. అన్ని చోట్లా ఆ పార్టీకి పోటీ ఇచ్చింది మాత్రం బీఆర్‌ఎస్సే. క్షేత్రస్థాయిలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీగా తన హోదాను నిలబెట్టుకుంది.

దాదాపుగా అన్ని జిల్లాల్లో ఆధిక్యం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. 10 జిల్లాల్లో మాత్రం సగానికి పైగా సర్పంచ్ స్థానాలు దక్కించుకుంది. వీటిలో ముందు వరుసలో ఖమ్మం జిల్లా ఉంది. ఈ జిల్లాలో తొలి విడత 192 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరగగా.. 135 సీట్లు హస్తం పార్టీ మద్దతిచ్చిన వారే దక్కించుకున్నారు. బీఆర్‌ఎస్ 33, ఇతరులు మిగిలినవి గెలుచుకున్నారు. ఖమ్మంతోపాటు నల్లగొండ, భూపాలపల్లి, జనగామ, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, వికారాబాద్, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో సగానికిపైగా పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో తొలివిడతలో దక్కిన విజయంతో కాంగ్రెసలో జోష్ నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని ప్రచారం జరిగినా.. వరుస ఎన్నికల్లో విజయం ద్వారా ప్రజలు కాంగ్రెస్ సర్కారుపై విశ్వాసంతోనే ఉన్నారన్న విషయం స్పష్టమవుతోంది.

## ఒకే ఇంటి నుండి ముగ్గురికి పదవులు







ఈ రోజు జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ కంబాలపల్లి గ్రామం నుండి అక్క చీరిక వసంత ఉపేందర్ రెడ్డి సర్పంచ్ తమ్ముడు రెడ్యాల గ్రామం నుండి కుడుముల సురేందర్ రెడ్డి ఉప సర్పంచ్, చెల్లి ఇమ్మిరెడ్డి శ్రీలత దేవేందర్ రెడ్డి గూడూరు మండలం రాజన్ పల్లి వార్డ్ సభ్యురాలు గా గెలపొందరు ఈ సందర్భంగా కుటుంబం, బంధువులు, స్నేహితులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మీరు పని చేయట్లేదు

## తెలంగాణ బీజేపీ నేతలపై మోదీ ఆగ్రహం


**ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్నా రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ఘోరం**

**ముఠా తగాదాలు పెరిగాయి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన చాన్స్ చేజార్చుకున్నాం**

**మన సోషల్ మీడియాకంటే అసదుద్దీన్ ఒవైసీ సోషల్ మీడియా బలంగా ఉంది**

**పార్టీ బలంగా లేకపోవడంపై రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులపై ప్రధాని ధ్వజం**

**న్యూఢిల్లీ, హైదరాబాద్, డిసెంబరు 11**



దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో తెలంగాణలో బీజేపీ బలహీనంగా ఉన్నదని.. రాష్ట్ర ఎంపీలపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజానికి తెలంగాణలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ.. పార్టీ నేతలు సరిగా పనిచేయట్లేదని, ముఠా తగాదాలు పెరిగాయని.. 8 మంది ఎంపీలున్నా కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించట్లేదని అసంతృప్తి వెలిబుచ్చారు. తన అంచనా ప్రకారం బీజేపీ పట్ల తెలంగాణ ప్రజల్లో ఎంతో ఆదరణ ఉన్నా.. నాయకులు పనిచేయకపోవడం వల్లనే పార్టీ పరిస్థితి ఘోరంగా తయారైందని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ ఎంపీలకు గురువారం పార్లమెంట్ అనెక్సీలో అల్పాహార విందు ఇచ్చిన ప్రధాని మోదీ.. ఆ మూడు చోట్లా పార్టీ పనితీరుపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా తెలంగాణలో ఎంపీల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్న ఆయన.. తెలంగాణాలో ఎందుకు వెనుకబడిపోతున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో పార్టీ గ్రాఫ్ పెరిగేందుకు మంచి అవకాశం ఉన్నా ఉపయోగించుకోవడంలో విఫలమవుతోందని, ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు ఎనిమిది మంది ఎంపీలున్నా పార్టీ బలహీనంగా ఉన్నదని ధ్వజమెత్తారు. దీనిపై ఒక ఎంపీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా.. "మేరే కో సబ్ కుచ్ మాలూం" అని మోదీ ఘాటుగా స్పందించినట్లు సమాచారం. అలాగే, ఇద్దరు కేంద్రమంత్రులను ఉద్దేశించి.. "మీరు ఢిల్లీలో తక్కువ, హైదరాబాద్‌లో ఎక్కువ గడుపుతున్నారు. అయినా పార్టీ బలంగా లేదు" అని మందలించినట్లు తెలిసింది. "బలమైన టీమ్‌ను ఏర్పరచుకుని పనిచేయడానికి ఏమి అడ్డొచ్చింది?" అని ప్రశ్నించిన మోదీ.. "అసెంబ్లీ ఎన్నికల్లో అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నామ"ని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పనిచేయాలని, పార్టీ బలపడేలా దూకుడుగా పనిచేయాలని, కార్యకర్తలతో టిఫిన్ బైఠక్‌లు నిర్వహించాలని, యువతకు చేరువ కావాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. ఒకప్పుడు ఒడిశాలో ఉనికిలో లేకపోయినా అక్కడ బీజేపీ నేతలు సంఘటితంగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని ఆయన ప్రస్తావించారు.

**సామాజిక మాధ్యమాల్లోనూ..**

"కనీసం సోషల్ మీడియాలో కూడా మీరు చురుగ్గా. మీ సోషల్ మీడియా ప్రకటనలు, వీడియోలు చాలా పేలవంగా ఉన్నాయి. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ తన సోషల్ మీడియాను ఎంతో సమర్థంగా నిర్వహిస్తున్నారు. కనీసం ఆయనను చూసైనా మీరు నేర్చుకోండి.." అని మోదీ తెలంగాణ ఎంపీలకు చురకలంటించినట్లు తెలిసింది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని మోదీ చెబుతుండగా ఒక ఎంపీ లేచి.. తాను చురుగ్గానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేశారు. దీనికి మోదీ.. "నాకు తెలుసు మీకు స్టైల్ ఎక్కువ, పని తక్కువ" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో వందేమాతరం, ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) అంశాలపై జరిగిన చర్చ అనంతరం, పార్టీ ఎంపీలు వాటిని సోషల్ మీడియాలో పంచుకోకపోవడంపై ప్రధాని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని మోదీ ఆదేశించారు. జాతీయ పరిణామాలను, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని హితవు పలికారు. ఇలా ప్రధానమంత్రి దాదాపు అరగంటసేపు క్లాస్ తీసుకున్నారని.. ఆ సమయంలో ఎంపీలంతా దిగ్భ్రాంతికి గురైనట్లు వింటూ పోయారని ఒక బీజేపీ ఎంపీ చెప్పారు. ఇక.. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వ పనితీరు పట్ల మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏపీలో చంద్రబాబుతో కలిసి పనిచేయడం మంచి పరిణామం అని ఆయన పేర్కొన్నట్టు తెలిసింది. గతంలో కంటే ఏపీలో పార్టీ బలపడుతోందని, ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని కేంద్రమంత్రి భూపతి రాజు మోదీకి చెప్పినట్లు సమాచారం.